ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయొద్దు

మాట్లాడుతున్న వైద్యులు సుభాష్

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 9: ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయొద్దని నర్సాపురం పీహెచ్‌సీ వైద్యులు సుభాష్ అన్నారు. సోమవారం మండలంలోని ఆర్ఎంపీలతో ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని, అధిక మోతాదులో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్ ఇంజక్షన్లు, ఐవీ ఫ్లూయిడ్స్ వంటివి అధికంగా వినియోగించవద్దని సూచించారు. ఎవరైనా అర్హతకు మించి వైద్యం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వైజాగ్ వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ బాబూరావు, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

బూర్గంపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో మొక్క నాటుతున్న సీడీపీవో ప్రమీల

సారపాక, సెప్టెంబర్ 9: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సీడీపీవో ప్రమీల అన్నారు. బూర్గంపహాడ్-4 అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషక విలువలు, అనిమీయా వ్యాధిపై ఆమె అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సక్కుబాయి, అంగన్‌వాడీలు ఎల్.పద్మ, సుమిత్ర, విజయలక్ష్మి, నాగమల్లేశ్వరి, ఆయాలు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 9: మండలంలోని కొండాయిగూడెం గోదావరి శివారు ప్రాంతంలో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను సీఐ సతీష్‌కుమార్, తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎవరూ చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 9: మున్సిపాలిటీలోని బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

పారిశుధ్య పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న డీపీవో చంద్రమౌళి

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 9: మండలంలోని అబ్బుగూడెం, గుంపెన, పెంట్లం పంచాయతీల్లో పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి సోమవారం పరిశీలించారు. ఎంపీవో షబ్నా పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్‌లో..

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 9: కొత్తగూడెం 5వ వార్డులో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి సోమవారం పరిశీలించారు. కౌన్సిలర్ అనిల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

మాట్లాడుతున్న ఏజే రమేష్

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 9: జిల్లాకు వచ్చిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి సీపీఎం జిల్లా నాయకుడు ఏజే రమేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని సంజీవయ్య నగర్‌లో నెహ్రూ నగర్ శాఖ మహాసభ సోమవారం జరిగింది. రమేష్ మాట్లాడుతూ.. ఇల్లెందును పారిశ్రామిక కేంద్రంగా గుర్తించి, యువతకు ఉద్యోగ-ఉపాధి అవకాశాలను చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు దేవులపల్లి యాకయ్య, కూకట్ల శంకర్, ఆర్‌బిజె.జనార్దన్, అబ్దుల్ నబీ, మన్యం మోహన్‌రావు, ఆలేటి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K
Ph: 9640258899/9640468899.
NT-331762
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అనీమియా బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

అశ్వాపురం, సెప్టెంబర్ 9: కిశోర బాలికలు అనీమియా బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సీడీపీవో ప్రమీల అన్నారు. సోమవారం పోషణ పక్షంలో భాగంగా చింతిర్యాల కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని గర్భిణులు, కిశోరబాలికల అనీమియా బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జిల్లా సఖి సెంటర్ నుంచి రూప, స్వాతి, సూపర్‌వైజర్లు సావిత్రి, సక్కుబాయి, టీచర్లు అరుణకుమారి, నారాయణమ్మ, మంగతాయి, ఆశావర్కర్ ప్రశాంతి, ఆయా కాంతమ్మ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బూర్గంపహాడ్(భద్రాచలం): కాళోజీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పీవో రాహుల్, కొత్తగూడెం ఎడ్యుకేషన్: నివాళి అర్పిస్తున్న అదనపు కలెక్టర్; లక్ష్మీదేవపల్లిలో..

జూలూరుపాడు: నివాళులర్పిస్తున్న కాకర్ల జడ్పీఎస్ఎస్ ఉపాధ్యాయులు

తెలంగాణ వైతాళికుడు కాళోజీ

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోఅదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో బీ రాహుల్, అధికారులు, ప్రజాప్రతినిధులు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ కావాలి, రావాలి అని తన జీవితాన్ని తెలంగాణ కోసం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణ రావు అన్నారు. కాళోజీ తుది శ్వాస వరకు జనం గొంతుకై పలికాడని, ప్రజల బాగుకోసం కదిలాడని, ఆశయానికి జీవం పోసాడని, అభ్యుదయానికి బాటను వేశాడని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ కాళోజీ అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు.

- నమస్తే నెట్‌వర్క్

పర్ణశాల: నివాళులర్పిస్తున్న ఎంఈవో, దుమ్ముగూడెం: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, సిబ్బంది,ఆళ్లపల్లి: కాళోజీకి నివాళ అర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

కరకగూడెంలో తహసీల్దార్ నాగప్రసాద్, అన్నపురెడ్డిపల్లిలో తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్; దమ్మపేట రూరల్: ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

తెలంగాణ ఉద్యమకారుడు మృతి

శ్రీనివాస్ (ఫైల్)

పాల్వంచ, సెప్టెంబర్ 9: స్థానిక నవభారత్ కేసీఆర్ నగర్‌కు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు ముద్దంగుల శ్రీనివాస్(54) గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. బీఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు.

'సేవాలాల్ సేన' ప్రదర్శన

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 9: సేవాలాల్ సేన ఆవిర్భావోత్సవం సందర్భంగా నాయకులు సోమవారం మండలంలోని చల్లసముద్రంలో ప్రదర్శన నిర్వహించారు. ఆంగోత్ ఆంజనేయులు, భూక్యా సురేష్‌నాయక్, అశోక్, కుర్ర రమేష్, బానోత్ రవీందర్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్‌లో..

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 9: మండలంలోని ఉల్వనూరు, తోగ్గూడెంలలో సేవాలాల్ సేన ఆవిర్భావ వేడుకలు సోమవారం జరిగాయి. నాయకులు బాదావత్ శ్రీనూనాయక్, భద్రూనాయక్, బోడ భాస్కర్, బిక్షం, కబీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

అశ్వాపురం, సెప్టెంబర్ 9: మండలంలోని మల్లెలమడుగు పంచాయతీలో వరద ముంపునకు గురైన కుటుంబాలకు సోమవారం దానధర్మ ట్రస్టు వ్యవస్థాపకురాలు గంటా రాధ నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, యువత పాల్గొన్నారు.

పంట నష్ట వివరాల సేకరణ

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 9: మండలంలో ముంపునకు గురైన పంటలను ఏడీఏ తాతారావు ఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికారులు సోమవారం పరిశీలించారు. పంట నష్ట వివరాలు సేకరించి అధికారులకు అందించనున్నట్లు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రొగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనారాయణమ్మ, హార్టికల్చర్ శివ, శ్రీనివాసరావు, తిర్లాపురంలో పర్యటించి రైతుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. కొమరం లక్ష్మణరావు, చట ర్జీ, రవికుమార్, ముత్యాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణల తొలగింపునకు వినతి

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 9: పట్టణంలోని దొంతికుంట చెరువు, పంట కాలువల ఆక్రమణలను తొలగించాలని కోరుతూ ఆయకట్టు రైతులు సోమవారం తహసీల్దార్ కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. చెన్నూరు రామకృష్ణ, చిన్నం శెట్టి సురేష్, బూదూరి గోవిందు పాల్గొన్నారు.

జ్వరంతో ఆస్పత్రికి విద్యార్థినులు

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 9: మండలంలోని సుభాష్‌నగర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు తీవ్ర అలసట, జ్వరాలతో సోమవారంఇల్లెందు ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. తాము నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు చెప్పారు. వారికి వైద్యులు చికిత్స చేసి మందులు ఇచ్చారు.

అక్కరకు రాని పరిహారం..

నదీ పరీవాహక పొలాల్లో ఇసుక మేటలు

ఆవేదనలో అన్నదాతలు

సారపాక, సెప్టెంబర్ 9: భారీ వర్షాలు.. అన్నదాతలను కోలుకోకుండా చేశాయి. వరదలకు ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.10వేల పరిహారం రైతుకు అక్కరకు కూడా రావని అన్నదాతలు వాపోతున్నారు. గత నెల 30, 31 తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇరువైపులా కిలోమీటరు మేర పంటలు ఆనవాళ్లు లేకుండా పోయాయని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. బూర్గంపహాడ్ మండలంతోపాటు అశ్వాపురం, మణుగూరు మండలాల్లో పత్తి, వరి పంటలు మునిగి ఇసుక మేటలు వేయడంతో రైతన్నలకు తీరని నష్టం జరిగింది. బూర్గంపహాడ్ మండలంలో నదీ పరీవాహక ప్రాంతాల్లో పంటల్లో ఇసుక మేటలు వేయడంతో పాటు పొలాలు కోతకు గురై రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ప్రభుత్వం కంటితుడుపు చర్యగా ఎకరానికి రూ.10వేల సాయం ఏమాత్రం అక్కరకు రాదని అన్నదాతలు ఆక్రందనకు గురవుతున్నారు. ఇప్పటికే రైతులు తమ పంటలకు ఎకరాకు రూ.30 నుంచి రూ.40 వేల వరకు అప్పు చేసి మరీ పెట్టుబడులు పెట్టామని లబోదిబో మంటున్నారు.

పంట నష్టాన్ని అంచనా వేస్తున్నాం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో ఏఈవోలతో కలిసి సందర్శించి పంట నష్టం అంచనా వేస్తున్నాం. మండలంలో సుమారు 700 మంది రైతులు ఈ వరదల కారణంగా వరి, పత్తి పంటలు నష్టపోయారు. వరి 200 ఎకరాలు, పత్తి 500 ఎకరాల్లో రైతులకు నష్టం వాటిల్లిందని, ఇంకా గ్రామాల్లో వరదనష్టం అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

శ్రీరాంపురం గ్రామంలో ఇసుక మేటలు వేసిన పత్తి చేనును పరిశీలిస్తున్న ఏవో(ఫైల్)

-శంకర్, మండల వ్యవసాయాధికారి, బూర్గంపహాడ్

ఎకరాకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలి

ప్రభుత్వం రైతులకు ఎకరాకు ఇచ్చే రూ.10వేలు ఏ మాత్రం అక్కరకు రాదు. ఎకరాకు రూ.లక్ష పరిహారం ఇచ్చి ఆదుకోవాలి. ఇప్పటికే పత్తి, వరి పంటలకు ఎకరాకు రూ.30 నుంచి రూ.40 వేలు అప్పులు తెచ్చి మరీ పెట్టుబడులు పెట్టారు. రైతులు భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయారు.

- పున్నంచంద్, న్యూడెమోక్రసీ నాయకులు

మేడికుంట చెరువుకట్టకు లీకేజీ

చెరువు నుంచి లీకవుతున్న నీరు, లీకేజీని అడ్డుకునేందుకు మట్టి పోయిస్తున్న అధికారులు

జూలూరుపాడు, సెప్టెంబర్ 9: మండలంలోని గుండెపుడి గ్రామ సమీపంలోగల మేడికుంట చెరువు తూము వద్ద కట్టకు సోమవారం లీకేజీ ఏర్పడింది. నీరు బయటకు వెళ్తుండడాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అధికారులకు సమాచారమిచ్చారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు అక్కడకు వెళ్లారు. మట్టి బస్తాలను అడ్డుగా వేయించి లీకేజీని కట్టడి చేశారు.

చెరువుగా మారిన రోడ్డు

జూలూరుపాడు, సెప్టెంబర్ 9: మండలంలోని రాజారావుపేట నుంచి పంట పొలాలకు వెళ్లే రోడ్డు.. భారీ వర్షాలు-వరదలతో కొట్టుకుపోయింది. అది ప్రస్తుతం చెరువును తలపిస్తున్నది. రాజారావుపేట, భోజ్యాతండా రైతులతో కలిసి ఆ ప్రదేశాన్ని పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 9: పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని ములకపాడు పీహెచ్‌సీ, సీఎస్ఐ ఎయిడెడ్ పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు. పీహెచ్‌సీ పరిసరాలను పరిశీలించి అనంతరం రోగులకు అందుతున్న వైద్యసేవలు, ఎయిడెడ్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. పీహెచ్‌సీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

పెద్దనల్లబల్లిలో విరిగిన విద్యుత్ స్తంభం

పర్ణశాల, సెప్టెంబర్ 9: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పెద్దనల్లబల్లి గ్రామంలో తాటిచెట్టు కరెంట్ స్తంభంపై పడడంతో విరిగిపోయింది. గ్రామస్తులు సోమవారం విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 9: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి ఆహ్వానం

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 9: మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్, తెలుగు, హిందీ, హిస్టరీ, ఎకనామిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్‌లో ఒక్కోటి, కామర్స్‌లో రెండు.. మొత్తం 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవచ్చని, 12న ఉదయం ఇంటర్వ్యూ ఉంటుందని వివరించారు.

వరద బాధితులకు సాయం

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 9: మండలంలోని ఉల్వనూరులో వరద బాధిత కుటుంబాలకు రూ.రెండులక్షల విలువైన నిత్యావసర సరుకులు, దుస్తులను సోమవారం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పంపిణీ చేశారు. స్థానిక నాయకులు, ప్రముఖులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, పద్మజ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతితో పోస్టుల భర్తీకి వినతి

పాల్వంచ, సెప్టెంబర్ 9: కేటీపీఎస్ 5,6 దశల్లో శాంక్షన్ పోస్టులు మంజూరు చేసి, ఓఅండ్ఎం కార్మికులను ఉద్యోగోన్నతితో భర్తీ చేయాలని కోరుతూ తెలంగాణ ఎల్క్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-1104 నాయకులు సోమవారం కేటీపీఎస్ సీఈకి వినతిపత్రం ఇచ్చారు. రీజినల్ సెక్రటరీ రవీందర్‌రెడ్డి, నాయకులు కోటేశ్వరరావు, సుధీర్, దుర్గా అశోక్ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 9: మండలంలోని సుభాష్‌నగర్ ఎంపీపీఎస్ విద్యార్థులకు సోమవారం నోట్, పాఠ్య పుస్తకాలను హెల్పింగ్ సొసైటీ సభ్యులు పంపిణీ చేశారు. తాము చేసిన-చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాలను వివరించారు.

ఆర్థిక సంఘం సదస్సుకు దమ్మాలపాటి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 9: హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సోమవారం జరిగిన 16వ ఆర్థిక సంఘం సదస్సులో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర జీఎస్‌డీపీ కంటే పన్ను వసూలు 100 శాతం దాటిన మున్సిపాలిటీలకు గ్రాంట్ విడుదల చేయాలని కోరారు.

కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 9: మోటర్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందులోని ఇప్టూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. నాయకులు మోతుకూరి మల్లికార్జున్‌రావు, నూనె నాగేశ్వరరావు, మోహన్ రావు, రాజు లోధ్, పాలేపు రవి, రేసు అంజయ్య పాల్గొన్నారు.

గోరంత మాఫీ.. కొండంత ప్రచారం

అశ్వారావుపేట, సెప్టెంబర్ 9: రైతుల రుణమాఫీని రాష్ట్ర ప్రభుత్వం గోరంత చేసి, కొండంత ప్రచారం చేసుకుంటున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య విమర్శించారు. పార్టీ స్థానిక కార్యాలయంలో సోమవారం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. సాంకేతిక కారణాలతో అనేకమంది అర్హులైన రైతులకు రుణమాఫీ చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు చేసిన తప్పులకు రైతులు ఎలా బాధ్యులవుతారని ప్రశ్నించారు. బేషరతుగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, బి.చిరంజీవి నాయుడు, ముళ్ళగిరి గంగరాజు, తగరం నిర్మల, కారం సూరిబాబు, మడిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్అండ్‌పీసీ సిబ్బందికి శిక్షణా తరగతులు

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 9: సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్‌లోని ఎస్అండ్‌పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో 46వ బ్యాచ్ సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులను జీఎం (సెక్యూరిటీ) శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 9: సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడాపోటీలను స్థానిక ప్రకాశం స్టేడియంలో జీఎం (సెక్యూరిటీ) కె.శ్రీనివాసరావు, జీఎం (పర్సనల్) సామ్యూల్ సుధాకర్ సోమవారం ప్రారంభించారు. సీఎంవోఏఐ ప్రతినిధి ఆర్.కేశవరావు, గుర్తింపు సంఘం నాయకుడు నితిన్ కుమార్, ప్రాతినిధ్య సంఘం నాయకుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మోస్తరు వర్షం


నీరు నిలవడంతో దెబ్బతిన్న మిర్చి పంట

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 9: మండలంలో సోమవారం మోస్తరు వర్షం కురిసింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు మత్తడి పోస్తున్నాయి. కట్టుగూడెం, అబ్బుగూడెం, రాజాపురం, మర్రిగూడెం వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

'ప్రజావాణి' రేపటికి వాయిదా

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9: ఐడీవోసీలో సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని బుధవారానికి వాయిదా వేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు.

'హైకోర్టు తీర్పు.. కాంగ్రెస్‌కు చెంపపెట్టు'

దమ్మపేట, రూరల్, సెప్టెంబర్ 9: ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై హైకోర్టు సోమవారం ఇచ్చిన తీర్పు.. కాంగ్రెస్‌కు చెంపపెట్టని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈ తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

టేకులపల్లి, సెప్టెంబర్ 9: సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు 68 మందికి ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం టేకులపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు కోరం సురేందర్, భూక్యా దేవానాయక్, శంకర్ నాయక్, బండ్ల శ్రీనివాస్, బోడ మంగీలాల్, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

టేకులపల్లి, సెప్టెంబర్ 9: మండలంలోని బొమ్మనపల్లి, బోడు ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీడీపీఓ కెఎం.తార పాల్గొన్నారు. పోషకాహారంపై తల్లులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు యశోద, ఖలీదాబేగం, టీచర్లు సాలికి బాయి, అరుణకుమారి, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు కోసం సీఎంకు దరఖాస్తు

టేకులపల్లి, సెప్టెంబర్ 9: మండలంలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన బోడు గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి రిజిస్టర్డ్ పోస్ట్‌లో దరఖాస్తు పంపినట్లు గ్రామస్తులు సల్లూరి నారాయణ తదితరులు తెలిపారు. టేకులపల్లికి బోడు గ్రామం 15 కిలోమీటర్ల దూరంలో ఉందని, గతంలో ఆర్టీసీ బస్సు వచ్చేదని, ఇప్పుడు రావడం లేదని, రాకపోకలకు ఇబ్బందిగా ఉందని అందులో వివరించినట్లు వారు చెప్పారు. సీఎం కార్యాలయం నుంచి పోస్టల్ ఎకనాలెడ్జ్‌మెంట్ కార్డు సోమవారం వచ్చినట్లు నారాయణ తెలిపారు.

అశ్వారావుపేట ఎంపీడీవోగా ప్రవీణ్ కుమార్

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 9: అశ్వారావు